## ఓటింగ్ శాతం పెంచేలా విస్తృత ప్రచారం

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, అక్టోబర్ 28 : జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేలా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, అదనపు కలెక్టర్లు ప్రియాంక, వెంకట్‌రెడ్డి ఫొటో దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి నియోజక వర్గానికి 12 చొప్పున సెల్ఫీ పాయింట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. దాంతో ఓటు ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కలుగుతుందన్నారు. ఐ విల్ ఓట్ బికాజ్ ఐ లవ్ సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి అనే విధంగా సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, డీఈఓ అశోక్ పాల్గొన్నారు.



సెల్ఫీ పాయింట్‌లో ఫొటో దిగుతున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, అదనపు కలెక్టర్లు ప్రియాంక, వెంకట్‌రెడ్డి

### నవంబర్ 30 వరకు ప్రజావాణి రద్దు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి నవంబర్ 30 వరకు రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉద్యోగులకు, అధికారులకు విధులు కేటాయించిన నేపథ్యంలో వారు పూర్తి స్థాయిలో విధుల్లో ఉంటున్నారని, ఎన్నికలు ముగిసే వరకు ప్రజలు ప్రజావాణికి రావొద్దని సూచించారు. ప్రారంభ తేదీ తిరిగి ప్రకటిస్తామని తెలిపారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ చీకటే

- బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి జగదీశ్‌రెడ్డి

దేవరకొండ, అక్టోబర్ 28 : పద్నాలుగేండ్లు పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ర్టాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని.. ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కోతలతో చీకట్లో ఉన్న రాష్ర్టాన్ని నిరంతర వెలుగులోకి తీసుకొచ్చారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రంలో మళ్లీ చీకట్లు అలుముకుంటాయన్నారు. శనివారం పట్టణంలో సాయిరమ్య ఫంక్షన్‌హాల్లో జరిగిన బీఆర్‌ఎస్ నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత నాలుగేండ్లుగా కనిపించని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు వచ్చి పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు యత్నిస్తున్నారని, వారిని తిరస్కరించాలని కోరారు. తెలంగాణ పోరాటంలో ప్రజల సమస్యలను గుర్తించిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ రాష్ట్రం ఏర్పాటయ్యాక మొదటి ఐదేండ్లు సంక్షేమ పథకాలు అందిస్తూ దేశంలోనే అన్ని రాష్ర్టాలు అబ్బుర పడేలా తెలంగాణను తీర్చి దిద్దారన్నారు. కరోనా సమయంలో పేద ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని కాంగ్రెస్ నాయకులకు ఓట్ల ముందు ప్రజలు గుర్తుకు వస్తున్నారా అని ప్రశ్నించారు. కర్ణాటకలో ఎన్నికల ముందు 24 గంటల విద్యుత్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేశాక చేతులెత్తేసిందని, ప్రస్తుతం 2 గంటలు కూడా సక్రమంగా ఇస్త లేరని రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారని మంత్రి అన్నారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ తమ పాలనలో ఉన్న కర్ణాటక, రాజస్థాన్ రాష్ర్టాల్లో ఎందుకు ఇవ్వడం లేదని మంత్రి ప్రశ్నించారు. ప్రధాని మోదీ పుణ్యమాని రూ.500 ఉన్న గ్యాస్ ధర నేడు రూ.1200కు చేరిందన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి అధికారం చేపట్టగానే రూ.400కే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. రైతుబంధును రూ.15వేలకు పెంచుతామన్నారు. రాష్ట్రంలో 1000 గురుకుల పాఠశాలల ద్వారా ప్రతి పేద వాడికి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని మంత్రి చెప్పారు. ఎలాంటి ఆధారం లేని మహిళలకు రూ.3వేలు, ఆసరా పింఛన్‌ను రూ.5వేలకు పెంచాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారన్నారు. ఆడబిడ్డల పెండ్లికి కల్యాణలక్ష్మి ద్వారా రూ.1,0116 అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాల డబ్బులు నాయకుల జేబుల్లోకి వెళ్తాయని, అదే సీఎం కేసీఆర్ మూడోసారి అధికారం చేపడితే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని మంత్రి చెప్పారు. ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు వ్యాపారాలు, కాంట్రాక్టులు లేవని, ఆయన కేవలం ప్రజా సేవకే పరిమితమయ్యారన్నారు. ఎల్లప్పుడూ ప్రజల కోసం పనిచేసే నాయకుడు రవీంద్రకుమార్‌ను 50 వేల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్


సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం రాశులు

## సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు పెరుగుతున్న ధాన్యం రాక

- ఒక్కరోజే 10,583 క్వింటాళ్ల ధాన్యం
- ఈ నామ్ విధానంతో మార్కెట్ వైపు మొగ్గు చూపుతున్న రైతులు

బొడ్రాయిబజార్, అక్టోబర్ 28 : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు వానకాలం-2023 పంట రాక రోజు రోజుకు పెరుగుతున్నది. ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ ఈ నామ్ విధానం అమలవుతున్న సూర్యాపేట మార్కెట్‌లో ధాన్యం వెంటవెంటనే కాంటాలు కావడం, అమ్మిన వెంటనే డబ్బులు వస్తుండడంతో రైతులు అధికంగా ధాన్యాన్ని తీసుకొస్తున్నారు. శనివారం ఒక్కరోజే మార్కెట్‌కు 10,583 క్వింటాళ్ల ధాన్యం వచ్చింది. రైతులు తీసుకొచ్చిన జైశ్రీరాం రకం ధాన్యం రూ.2,569 నుంచి 2,681వరకు, ఐఆర్-64 రకం రూ.1,836 నుంచి 1936 వరకు, బీపీటీ రకం రూ.2,151 నుంచి 2,202 వరకు, బీపీటీ పాత రకం రూ.3,362 నుంచి 3,369 వరకు, హెచ్ఎంటీ రకం రూ.2,671 నుంచి 2,681 వరకు, ఆర్ఎన్ఆర్ రకం రూ.1,859 ధరలు పలికాయి. ధాన్యం అమ్మకంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మార్కెట్ గ్రేడ్ 1 కార్యదర్శి ఎం.డి.ఫసియుద్దీన్ తెలిపారు.


సూర్యాపేటరూరల్ : కేటీ అన్నారంలో కూరగాయలు అమ్ముతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ భిక్షం


సూర్యాపేటలోని 9వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

## మంత్రి జగదీశ్‌రెడ్డికి భారీ మెజార్టీ ఖాయం

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ
- సూర్యాపేటలో జోరుగా బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 28 : ఈసారి ఎన్నికల్లో విపక్షాలన్నీ ఒక్కతాటి పైకి వచ్చినా ప్రజలంతా ఏకమై మంత్రి జగదీశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో గడప గడపకూ బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ విస్తృత ప్రచారం కొనసాగించారు. మంత్రి జగదీశ్‌రెడ్డి చల్లని పాలనలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెంది ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నట్లు పేర్కొన్నారు.

### హ్యాట్రిక్ విజయం అందించాలి..

సూర్యాపేట రూరల్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మంత్రి జగదీశ్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం అందించాలని జడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. మండలంలోని కేటీ అన్నారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కూరగాయలు అమ్ముతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి అలివేలుభీమ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు కాటసాని వెంకట్‌రెడ్డి, కొడిదెల శ్రీనివాస్‌రెడ్డి, నక్క జాని, ఉయ్యాల దశరథ పాల్గొన్నారు.

### కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష..

ఆత్మకూర్.ఎస్ : తెలంగాణ రాష్ర్టానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తూడి నర్సింహారావు అన్నారు. మండలంలోని ఇస్తాళాపురం గ్రామంలో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను గడప గడపకూ వివరించారు. అలాగే మండలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ మంత్రి జగదీశ్‌రెడ్డిని మరోమారు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తూడి లావణ్య, కంచర్ల సత్తిరెడ్డి, తూడి రాములు, వెంకన్న, ఇరుగు విజయ్‌కుమార్, దుర్గారావు, యేసేపు, మహేశ్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, జగన్ పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి..

చివ్వెంల : నవంబర్ 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సూర్యాపేట నియోజక వర్గ అభ్యర్థి, మంత్రి జగదీశ్‌రెడ్డిని మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్, జిల్లా నాయకులు రౌతు నర్సింహారావు, ధరావత్ కుమారీబాబూనాయక్, గుర్రం సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.


చివ్వెంల : తిమ్మాపురం ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు


ఆత్మకూర్.ఎస్ : ఇస్తాళాపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహారావు

## ఉండ్రుగొండలో సుదర్శన నారసింహ హోమం

చివ్వెంల, అక్టోబర్ 28 : మండలంలోని ఉండ్రుగొండ గుట్టల్లో కొలువై ఉన్న లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో ఆశ్వీయుజ మాస పౌర్ణమి సందర్భంగా లక్ష్మీనారసింహ యుక్త శ్రీ సుదర్శన హోమంను శనివారం అత్యంత ఘనంగా నిర్వమించారు. కిరణ్ కుమారాచార్యులు, అర్చకుడు కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో పూజలు జరిపించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


ఆలయంలో హోమం చేస్తున్న అర్చకులు